RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 153 మంగళవారం, ఏప్రిల్ 01 2025 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665
7382566600

# హైదరాబాద్ లో 'వాన్‌గార్డ్'
# గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

**హైదరాబాద్:**హైదరాబాద్ ప్రపంచంలోని ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 'వాన్‌గార్డ్' హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వాన్‌గార్డ్ మన దేశంలో నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం నేడు సమావేశమైంది. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది.ఈ సంస్థ సీఈఓ సలీం రాంజీ , ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్ , చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్ , జీసీసీ %-% వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు.ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు వాన్‌గార్డ్ తెలిపింది. రాబోయే 4 సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని



లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు సేవలు అంది స్తోంది. హైదరాబాద్ లో వాన్‌గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్? హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్రణాళికను సిద్ధం చేస్తోంది. హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు వాన్‌గార్డ్ ముందుకు రావటం సంతోషకరమైన పరిణామంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుప రుస్తుందని వివరించారు.జీసీసీ నెలకొల్పడానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు హైదరాబాద్ అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామని తెలిపారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## ఫిలిప్పీన్స్ కు మన తెలంగాణ బియ్యం..
## ప్రారంభం ఎక్కడి నుంచో తెలుసా



**హైదరాబాద్** :తెలంగాణ బియ్యానికి అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ మేరకు ఫిలిప్పీన్స్ దేశానికి 8 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు గతంలో ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం ఎగుమతి చేసే నౌకను కాకినాడ పోర్టులో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ రైతాంగంలో ఇదో కీలక ఘట్టం అని మంత్రి ఉత్తమ్ అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో బియ్యం ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందన్నారు. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతోందని.. రాష్ట్ర ప్రజల అవసరాలు తీర్చిన తర్వాత మిగిలిన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని వెల్లడించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. అందుకు ఇక్కడి మట్టి, వాతావరణ పరిస్థితులే కారణమని తెలిపారు.గత ప్రభుత్వాలు ఇలాంటి ఎగుమతులు చేయలేదని తెలిపారు. ఫిలిప్పీన్స్‌తో పాటు ఇతర దేశాలతో కూడా రైస్ ఎగుమతులపై సంప్రదింపులు జరుగుతున్నాయని వివరించారు. తెలంగాణ రైతులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.భవిష్యత్తులో మరిన్ని దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను రాష్ట్రంలో మెరుగుపరుస్తామన్నారు మంత్రి ఉత్తమ్. మరోవైపు రైతులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరిన్ని దేశాలకు తెలంగాణ బియ్యం ఎగుమతుల అవకాశాలపై చర్చలు కొనసాగుతున్నాయని.. రైతులకు మంచి ధర అందించేందుకు, పత్తి, గోధుమ వంటి ఇతర పంటల ఎగుమతులపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు.

## స్థానిక ఎన్నికలపై ఫోకస్..
## బీజేపీ టార్గెట్ ఫిక్స్



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరో పించారు. (సోమవారం) హైదరా బాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమా వేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మె ల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు.సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు.

## ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేదా?
# హెచ్సీయూ ఘటనపై బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్** :హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూములను రక్షించేందుకు ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జ్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేదా అంటూ రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించలేరా : బండి సంజయ్అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా ఇదేం పద్ధతి భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా అంటూ బండి సంజయ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా ఇదేం పాలన అంత మాత్రాన మీరెందుకు...కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా"అంటూ మండిపడ్డారు.నిన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసులు చేసిన లాఠీఛార్జీ చూసి బాధపడని వాళ్లు లేరన్నారు. ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు తిరిగాయని ఆయన పేర్కొన్నారు . కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఏదో గొప్ప పనిచేశామని అనుకుంటున్నారు అని మండిపడ్డారు. ఏబీవీపీ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే రూముల్లో దూరి కొడతారా రాత్రివేళ ఇష్టమొచ్చినట్లు కొట్టి అరాచక పాలన చేస్తారాభూములను అమ్మి పాలించడానికి మీరెందుకులాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తం ఘటనపై విచారణ జరపాలన్నారు. ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది అని ప్రశ్నించారు.అసలు వర్సిటీ భూములు అమ్మాల్సిన కర్మ ఏంది? అమ్మడానికి మీరెవరు అభివృద్ధి పేరుతో భూములను అమ్మి పాలించడానికి మీరెందుకు అని ప్రశ్నించారు.అప్పులు తెచ్చి, భూములు అమ్మి, ప్రజల ఆస్తులను అమ్ముతామని ఎన్నికలకు ముందే ఎందుకు చెప్పలేదు అని ప్రశ్నించారు. హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజీవ్ యువ వికాసం పధకం
# గడువు పొడగింపు

**హైదరాబాద్ :** రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి



పనిచేయాలని, నిరుద్యోగులకు సేవ చేసే భాగ్యం ఈ పథకం ద్వారా అధికారులకు కలుగుతుందని డిప్యూటీ సీఎం సూచించారు.దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకునేందుకు యువత కష్టపడ్డారు. చిన్న పొరపాటు వచ్చిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు.

## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా
## బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



**హన్మకొండ జిల్లా** :ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు మొదలుపెట్టారు. ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.భారీ బహిరంగ సభ నిర్వహించి కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కెసిఆర్ నిర్ణయించిన క్రమంలో భారీ బహిరంగ సభకు ఇప్పటి నుంచే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్ తో పాటు సభ నిర్వహణ స్థలాన్ని ఇటీవల పరిశీలించారు.బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, వొడితెల సతీష్ బాబు తదితరులు ఇప్పటికే సభా స్థలాన్ని పరిశీలించారు. అధినేత ఆదేశాలతో జన సమీకరణ పైన దృష్టి పెట్టిన నేతలు దాదాపు పది లక్షల మంది జనాభాను సమీకరించాలని ప్లాన్ చేస్తున్నారు .

## వరంగల్ ఈద్గాలు మసీదులో
# రంజాన్ సందడి..



**వరంగల్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరి ంచుకొని వివిధ ప్రాంతాల్లోని ఈద్గాలు, మసీదులనుప్రార్థనల కోసం సిద్ధం చేశారు. వివిధ ప్రాంతాల్లో గల ఈద్గాల వద్ద ప్రార్థనల కోసం చేసిన ఏర్పాట్లను పోలీసులు, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించారు. ప్రజలంతా సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని నాయకులు, అధికారులు కోరారు. అలాగే ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో వరంగల్ ఈద్గాలు మసీదులో రంజాన్ సందడి నెలకొంది. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గా ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లా కేంద్రాల్లోనూ మసీదులు, ఈద్గాలు ముస్లింలతో కిక్కిరిసిపోయాయి.ఉపవాసాలు, దానధర్మాలు, ప్రత్యేక నమాజ్‌లు, ఆరాధనలతో రంజాన్ మాసం ముగిసింది. తనపట్ల భక్తిని, నమ్మకాన్ని మరింత పటిష్టపరచుకొనే అవకాశాన్ని విశ్వాసులకు అల్లాహ్ అనుగ్రహించాడు.

# చంద్రబాబు పాలనపై విరక్తి వచ్చింది..
# టీడీపీ అభిమాని ఆవేదన



**అమరావతి:**ఏపీ రాజకీయాల్లో ఇసుక హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఎన్నికల సమయంలో ఇసుకను ఫ్రీగా అందిస్తామని కూటమి నేతలు ప్రకటించారు. ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంతో ఇసుకను ఫ్రీగా అందిస్తున్నామని సీఎం చంద్రబాబు ఆర్భాటంగా ప్రకటించారు. టీడీపీ నేతలు ఈ కార్యక్రమాన్ని పెద్ద పండుగలా నిర్వహించారు. అయితే తర్వాత కానీ అసలు విషయం బోధపడలేదు. ఇసుక ఫ్రీనే కానీ ఆ ఇసుకను లబ్దిదారుడు ఇంటికి తీసుకువెళ్లడానికి ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాల్సి వస్తోంది.దీనిపై వైసీపీ నేతలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇసుక తమ ప్రభుత్వంలోనే చౌకగా దొరికిందని, ఇప్పుడు ఒక టన్నుకు రూ.1300 రూపాయిలు వసూలు చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇసుక ఫ్రీ విధానంపై కూటమి నేతలు ఎంత కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసినప్పటికీ , ఇసుక ఉచితంగా దొరకడం లేదనేది అక్షర సత్యం.దీనిపై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాజాగా ఓ టీడీపీ అభిమాని వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఏపీలో ఇసుక ఫ్రీ అనేది రాష్ట్రంలో ఎక్కడా లేదని, లోకల్ నాయకులు ఇసుకు పేరుతో డబ్బులు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను పక్కా టీడీపీ అభిమాని అని, ఓటు కూడా టీడీపీకే వేశానని అతను చెప్పుకొచ్చాడు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ...





**వనపర్తి జిల్లా 31మన ప్రజా ప్రతినిధి:**మనలో సోదర భావాన్ని పెంపొందించేలా ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది యావత్ తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

**చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ:-**

రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా,దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ పర్వదినం రోజున ప్రత్యే కంగా ప్రార్థనలు చేయాలని చిన్నారెడ్డి గారు ముస్లిం సోదరులకు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా,జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు అడ్వకేటర్ కిరణ్ ,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాగి అక్షయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి అధ్యక్షుడు నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనిష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు ,మణిగిల్ల బాల్ రాజు,వేనా చారి,వెంకటేశ్వర్ రెడ్డి, చీర్ల జనార్ధన్,ఆసిఫ్, అబ్దుల్లా, నందిమల్ల సందీప్,జానంపేట నాగరాజు,ముస్లిం సోదరులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో ప్రశాంతంగా ముగిసిన రంజాన్ వేడుకలు







**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**మేడ్చల్ జిల్లా, కాప్రా మండల స్థానిక జవహర్ నగర్ పరిధిలోగల ఆయా ఈద్గాలలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. వెంకటేశ్వర కాలనీ లో గల పాత ఈద్గా లో షేక్ అహ్మద్, వికలాంగుల కాలనీ లో గల నయా ఈదుగాలో సయ్యద్ ముబాషీర్ అలియాస్ అబ్బు, ఫయాజ్ ఖాన్, సయ్యద్, ఎండి మౌలానా ఖాద్రి, ఎండి అక్తర్, మున్ను, అంబేద్కర్ నగర్ ఈద్గా లో ఎండి ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, మల్కారం ఈద్గా లోఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఫరానగర్ ఈద్గా లో ఎండి కరమంఖాన్ , అరుంధతి నగర్ ఈద్గా లో షేక్ సుల్తాన్, వైయస్సార్ నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గా లో ఎండి జావిద్ ఆధ్వర్యంలో ప్రార్థన జరిగాయి. దేవుడి ఆజ్ఞల ను తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలనుపరిష్కరించుకోవాలని అల్లాహుతాల అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు అదేవిధంగా ఈ పై కార్యక్రమాలు ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ప్రార్థన ముగియడానికి సహకరించిన పోలీస్ అధికారులకు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి ఎం డి పాషామియా టీ కాలేష సోమవారం రోజు పంపిన ఒక పత్రిక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలందరికీ ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాసం ప్రతిష్టాత్మక పథకం

**పదివేల కోట్లు వెచ్చిస్తున్నాం**
**ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండి**
**వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎంద**
**భట్టి విక్రమార్క మల్లు**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా:**రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పని చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. జూన్ 2 నుంచి 9 వరకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజక వర్గం అంతటా శాంక్షన్ లెటర్లు అందజేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాలని కోరారు. జూలై మొదటి వారం కల్లా గ్రౌండ్ ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువును పొడిగించాలి

**యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని**
**సద్వినియోగం చేసుకోవాలి**
**కాంగ్రెస్ యువ నాయకుడు దయ్యాల శేఖర్**
**పెద్దమందడి**



**వనపర్తి జిల్లా 31మన ప్రజా ప్రతినిధి:**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించి దరఖాస్తుల గడువును పొడిగించాలని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు దయ్యాల శేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దయ్యాల శేఖర్ సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువు ఏప్రిల్ 5వ తేదీన ముగియనుంది. ఈ నేపద్యంలో తరచు మీసేవలో నెట్ వర్క్ సమస్యలు పలెత్తుతున్నాయని నిరుద్యోగ యువతకు కుల, ఆదాయ ధ్రువపత్రాలు సమయానికి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఉగాది,రంజాన్ వరుస సెలవులతో చాలా మంది యువత దరఖాస్తు చేసుకోలేకపోయారని అన్నారు. కనుక ప్రభుత్వం దీనిని గమనించి రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతూ ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మందికి 6000 కోట్ల రూపాయల రాయితీ రుణాలు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60% నుంచి 80% వరకు రైతుతో ఈ రుణాలు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరిస్తున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్కా ఉద్యోగాలు కల్పిస్తున్న, కొంతమంది యువత వారి కుటుంబ పరిస్థితులు బాగా లేకపోవడంతో చదువుకున్నప్పటికీ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. వారికోసమే రాజీవ్ వికాస్ పేరుతో 6000 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించబోతున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , అలాగే వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి దయ్యాల శేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని పొడిగించాలి



**చిలుకూరు (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** రాజీవ్ యువ వికాసం పథకంలో అనేక మెలికలతో కూడిన నిబంధనలు పెట్టారని వాటిని తక్షణమే సడలించి డేట్ పొడిగించాలని అఖిల భారత యువజన సమాఖ్య చిలుకూరు మండల అధ్యక్షుడు అనంతుల రాము ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం నాడు దొడ్డ నరసయ్య భవనం నందు విడుదల చేసిన పత్రిక ప్రకటన లోరాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ వికాసం పథకం పేరుతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని బడ్జెట్లో నిధులు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని అయితే అందు కు దరఖాస్తు చేసుకోవాలంటే రేషన్ కార్డు తప్పనిసరి ప్రభుత్వ ప్రకటించిందని, గతంలో పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 16 నెలలు పూర్తికావస్తునప్పటికీ ఒక్కరిషన్ కార్డు కూడా మంజూరు చేయకపోగా దగ్గర పట్లలో ఉన్న పండుగలు పేర్లు చెప్పి దసరాకు కార్డు మంజూరు చేస్తామని దీపావళికి కార్డులు మంజూరు చేస్తామని సంక్రాంతికి ఉగాదికి ఇలా పండుగ పేర్లు చెప్పుతూ కాలం వెళ్లబుచుతున్నారే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేసిన పాపాన పోలేదని, మరి దరఖాస్తులో రేషన్ కార్డు తప్పనిసరి అని మెలిక పెట్టడంలో ఆంతర్యం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు.
లేనిపోని నిబంధనలను ఎత్తివేసి రేషన్ కార్డు లేకున్నా రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అనుమతించాలని ఏప్రిల్ 5 తో చివరి తేదీఅని ప్రకటించారని కానీ ప్రభుత్వం చేస్తున్న ఈ రాద్ధాంతం వల్ల ఆ ప్రక్రియలు ఏప్రిల్ 15 వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు

## కేంద్ర ప్రభుత్వం పై రంజాన్ పండుగ సందర్భంగా నిరసనలు వ్యక్తం చేసిన సత్తుపల్లి నియోజకవర్గ ముస్లిం లు







**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 31:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం లో సోమవారం రోజు సత్తుపల్లి పట్టణంలో మరియు వేంసూర్ గ్రామంలో రంజాన్ పండుగ శుభ సందర్భంగా భక్తి శ్రద్ధలతో పవిత్ర ప్రార్థనలు నిర్వహించుకుని అనంతరం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్ కు వ్యతిరేకంగా నల్ల రిబ్బన్లను కట్టుకొని తమ నిరసనను, అయిష్టాన్ని శాంతి పూర్వకంగా వ్యక్తపరిచారు ముస్లిం లు.పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు చేయడాన్ని ఈ సందర్భంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం లు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సత్తుపల్లి పట్టణంలో ఘనంగా రంజాన్ వేడుకలు, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి, తుమ్మల యుగంధర్,సండ్ర






**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 31:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక జవహర్ నగర్ ఈద్గాహ్‌లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సత్తుపల్లి జామే మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, సెక్రటరీ మహ్మద్ కమల్ పాషా మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జవహర్ నగర్ ఈద్గాహ్‌లో ముస్లిం భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులతో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ముస్లిం లు వేలాదిమంది పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ముస్లిం సోదరుల కు ప్రముఖులు సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్‌పార్టీ యువనేత తుమ్మల యుగంధర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నకేశవరావుకాంగ్రెస్ నేత చల్లగుల్ల నరసింహారావు, అలాగే బిఆర్ ఎస్ పార్టీ నేతలు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్,కొత్తూరు ఉమామహేశ్వరరావు,అద్దంకి అనిల్ తదితరులు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి 5 లక్షల ఎల్ ఓ సి అంద జేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా:** అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, రెడ్డి కాలనీకి చెందిన యం డి. నజీం అహ్మద్ కుమారుడు ఆదిల్ అహ్మద్ కు వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని యం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం హన్మకొండ, కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయం లో బాధిత కుటుంబానికి ఎల్ఓసి అనుమతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎంపీ డా.కడియం కావ్యకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలోను బాలుడి పరిస్థితిని చూసి చలించిన ఎంపీ డా..కడియం కావ్య కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు.

## మీ సేవలో అప్లై చేయడానికి వెళ్లి సర్టిఫికెట్లు పోగొట్టుకున్న విద్యార్థిని



GOVERNMENT OF TELANGANA
TS Online MeeSeva Portal
Integrated Service Delivery Gateway

POLICE - MISSING / LOST DOCUMENTS / ARTICLES RECEIPT

| | | | |
|---|---|---|---|
| Acknowledgement Number: | 15202403251938238144 | Applicant Name : | VEMUSANI MUNITHA |
| Service Name : | Missing / Lost Documents / Articles | Department Name: | Police |
| Sub Service Name: | Certificates | | |
| Estimated Completion Time: | 7 Working Days | Date Of submission: | Mon Mar 24 19:39:41 IST 2025 |
| Payment Reference Number: | METS8170312 | Payment Amount: | 145.0 |

All Rights Reserved with Commissioner, Electronic Services Delivery, ITE & C Department, Government of Telangana.

TSOnline a division of APTOnline Limited. Regd. Off.: SGA-Z4, STP Block, Synergy Park (Non SEZ) Campus, Gachibowli, Hyderabad-500 032 Help Line Number : 040-4567 6699
Please do not pay any extra amount to the franchisee other than the total amount printed in this receipt

on this receipt:
info@aptonline.in
Signature

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా:**హన్మకొండ ఎక్సైజ్‌కాలనీ నుండి డీఐజీ బిల్డింగ్ వెళ్లే దారిలో వేమూసాని మునిత అనే విద్యార్థిని సర్టిఫికెట్లు పోగొట్టుకున్న సంఘటన సుబేదారి ప్రాంతంలో చోటు చేసుకుంది.విద్యార్థిని వేమూ సాని మునిత తెలిపిన వివరాలు ప్రకారం ఎక్సైజ్ కాలనీలో తన నివాసం నుండి డిఐజి బిల్డింగ్ జిరాక్స్ కాపీలు తీసుకొని వద్దామని వెళ్తున్న క్రమంలో ఆమె టెన్త్,ఇంటర్,బిటెక్‌కు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో కూడిన ఫైల్ పోగొట్టుకున్నానని తెలిపింది.ఈ ఘటనపై సుబేధారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొంది.

# ఘనంగా రంజాన్ వేడుకలు





**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** నేరేడుచర్ల మండల కేంద్రంలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తమకు ఉన్నదాంట్లో ఎంతో కొంత భాగం దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం



**నేరేడుచర్ల మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు విద్యానగర్ నందు ఉచిత డయాబెటిక్,బీపీ పరీక్షలు మరియు వెయిట్ మిషన్ తో బరువులను ప్రారంభించారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు షుగర్ పరీక్షలు బీపీ పరీక్షలు మరియు బరువులను ఉచితముగా నిర్వహించడం లయన్స్ క్లబ్ నిరంతరం పేద ప్రజలకు సేవ చేయడమే మార్గంగా పనిచేస్తుందని ఇట్టి సేవలను పేద ప్రజలు ఉపయోగించుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరారు. దాదాపుగా 130 మందికి ఈ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గుండ్రెడ్డి సైదిరెడ్డి మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి కర్రీ సూర్యనారాయణ రెడ్డి చిత్రం విశ్వనాథ్ మూలగుండ్ల వెంకట్ రెడ్డి బసవ కోటేశ్వరరావు చిలక రాజు శ్రీను, ల్యాబ్ రవి తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** దుద్దెడ గ్రామానికి చెందిన రోడ్డ మల్లేశం వయస్సు 31 సంవత్సరాలు వృత్తి డ్రైవర్, ఆదివారం ఉదయం తన గూడ్స్ వాహనం యొక్క టైర్ పంచర్ వేయించుకు వస్తానని చెప్పి ఆదివారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అనూష, తండ్రి శంభయ్య, తల్లి ఎల్లవ్వ ఎక్కడ వెతికినా కూడా ఆచూకీ లభించలేదన్నారు. రాత్రి 10 గంటల సమయంలో మృతుని చిన్నాన్న లక్ష్మణ్ తన వ్యవసాయ పొలం వద్ద మోదుగ చెట్టుకు తాడుతో ఉరి వేసుకోని ఉన్న మల్లేశమును గమనించి కుంభీకులకు తెలియజేసాడు. ఆత్మహత్య చేసుకున్న మల్లేశం తాగుడుకు బానిసై అప్పుల పాలయ్యాడని దీనితో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. మృతుడుకి భార్య అనూష కూతురు తన్విశ్రీ, కొడుకు రియాన్ష్ ఉన్నారు. భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు త్రి టౌన్ పోలీసులు తెలిపారు.

# నల్లంపల్లి గ్రామ హనుమాన్ మందిరం లో పంచాంగ శ్రవణం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మర్చి 31:**సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజక వర్గం రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామం హను మాన్ మందిరంలో ఉగాది సందర్భంగా గ్రామ పెద్దలు యువకులు పంచాంగం చూపెట్టూకొని ఆ తరువాత గుడిలోని పచ్చడి తాగి భారీ ఊరేగింపుగా గ్రామ ప్రజలు కుల మతాలకు అతీతంగా హాజరై ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు అలాగే నూతన సంత్సరం లో ఎప్పుడు ఏ కార్యక్రమం చేయాలో పంతులుని అడిగి తెలుసుకున్నారు ఉమ్మడి మెదక్ జిల్లా డి సి యం యస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్ ఆధ్వర్యంలో పంచాంగం చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో బడుగు బలహీన వర్గాల ఆశకిరణం నిరుపేదల పెన్నిధి నల్లంపల్లి గ్రామానికి ఎన్నో సేవలు చేసిన మనసున్న మహా నాయకుడు పేద ప్రజలే పనీ ఏది వున్నా తన స్వంత పనిలా దగ్గర ఉండి చేపించే మహానాయకుడు పెద్దలు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డి సి యం యస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, నల్లంపల్లి సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పాటిల్,కాంగ్రెస్ పార్టీ పెద్దలు,బస్వరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ వినయ్ కుమార్ పాటిల్, తాజా మాజీ ఎం పి టి సి, మనీల్ కుమార్, బసంత్ పాటిల్, కోట శ్రీశైలం,డాక్టర్ అంజిరెడ్డి,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సిటీ విద్యార్థుల పై పోలీసుల చర్యలు అమానుషం

**కవరేజ్ కీ వెళ్లిన మీడియా పై పోలీసుల దాడి హేయనీయం**

**ప్రభుత్వ నిరంకుశ పాలన పై కంచర్ల రవి గౌడ్ ధ్వజం**




**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,31 ,మార్చి:**భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆద్వర్యం లో సోమ వారం రోజు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది రవి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులపై పండుగపూట పోలీసులు అత్యుత్సాహం చూపించారు అనిహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలను చదును చేసేందుకు వచ్చిన అధికారులు. వందలాది మంది పోలీసుల పహారాలో పదుల సంఖ్యలో జేసీబీలతో పనులను అడ్డుకున్న విద్యార్థులను లాఠీల తో గొడ్లను బాదినట్టు కొట్టరు అని ఖాకీలు బట్టలు చిరుగు తున్నా గొరగొర లాక్కెళ్లి వాహనాల్లో పడేస్తూ వీరంగం సృష్టించారు అని 200 మందికి పైగా విద్యార్థులను అరెస్ట్ చేసి సిటీలో ని పలు ఠాణాలకు తరలించారు అని ఈ అక్రమ అరెస్టులను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని. దీని పూర్తి బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వనిది అని. యూనివర్సిటీ ఎదుట బైఠాయించిన విద్యార్థులను విడుదల చేసేదాకా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం విద్యార్థుల పక్షాన పోరాడుతుంది అని . తమ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాలనుకున్న పాపానికి హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ విద్యార్థులపై రేవంత్ సర్కారు విరుచుకుపడింది అని. పండుగ పూట పోలీసులతో వీపులు పగులగొట్టించింది అని. అడ్డువచ్చిన విద్యార్థినల్లా లాఠీలతో గొడ్డును బాదినట్టు బాదుతూ కాళ్లు, చేతులు బంధిస్తూ.. జుట్టుపట్టి జంతువుల్లా ఈడ్చుకెళ్లి వాహనాల్లో ఠాణాలకు తరలించడం చాలా సిగ్గుచేటు అని .బట్టలు చిరిగిపోతున్నాయని ఆడపిల్లలు రోదిస్తున్నా పట్టించుకోకుండా గుంజుకెళ్లారు అని ఇదేనా ఇందిరమ్మ పాలన ఇదేనా ప్రజాపాలన అని మండిపడ్డారు విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్దే పెట్టుకొని విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు అని ఇదంతా రేవంత్ రెడ్డి కనుసన్నల్లో జరుగుతుంది అని .ఎన్నికల్లో విద్యార్థులను అడ్డుపెట్టుకొని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి ఇపుడు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని .ప్రభుత్వ భూములను అమ్ముకోవాలని చూస్తున్నారు అని.హా సంఘటన కవరేజీ కి వెళ్ళిన మీడియా పైన కూడా పోలీసులతో దాడి చేయడం కూడా సిగ్గుచేటు అని.ఇప్పటికీ అయిన ముఖ్యమంత్రి గారు మీరు చేసే చిల్లర పనులను వెనక్కి తీసుకోవాలి అని లేక పోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెపుడుతం అని విద్యార్థులకు పూర్తి మద్దతు బిఅరెస్ ఇస్తుంది అని .వారికి న్యాయం జరిగేంత వరకూ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, ముగ్దం అనిల్, వెంకటేష్,అడిచెర్ల సాయి, రాజు, మహేష్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

# ఉగాది పంచాంగ శ్రవణం



**మన ప్రజా ప్రతినిధి// మద్దూరు మార్చి31:**నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ కేంద్రం లో కోట్ల హనుమన్ దేవాలయంలో విశ్వవసునామ సంవత్సర ఉగాది పండుగను ఆనంద స్థానంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండితులు రఘుచారి నూతన సంవత్సరం పంచాంగాన్ని శ్రవణం చేస్తూ వివిధ రాశుల పేర్లు వాతావరణ మార్పు ప్రజలకు లాభ నష్టాలు సంభవించే సంఘటనలు గురించి ఉగాది పంచాంగాన్ని వివరించారు. కార్యక్రమంలో రైతులు వ్యాపారవేత్తలు ప్రజలు పాల్గొన్నారు,

# కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:**మద్దూరు జడ్పిటిసి మరియు టీపీసీసీ కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మద్దూరు దూలిమిట్ట చేర్యాల మండలాల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు చేర్యాల ప్రభుత్వ హాస్పటల్లో పండ్ల పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దూరు మండల యూత్ అధ్యక్షులు బియ్య మహేష్,మండల నాయకులు పుల్లూరి రాజు,మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఒగ్గు రమేష్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నీరటి కిషోర్,చేర్యాల మండల నాయకులు కొండాపురం మధు,చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దింటి రాకేష్,తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు,ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 31:**చేగుంట పట్టణంలోని ఈద్గా (మస్జిద్) ల వద్ద సోమవారం రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డీ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనం అని ముస్లిం లు నెల రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం ముస్లింలు ఐక్యత భావంతో ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, సర్పంచ్ పోరం మండల శాఖ మాజీ అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ , పార్టీ సీనియర్ నాయకులు, రాజిరెడ్డి,మాధవరెడ్డి , ఎర్ర యాదగిరి, పల్లె క్రాంతి, డిష్ రాజు, లక్ష్మీనారాయణ, నాగరాజు, మైనార్టీ నాయకులు, షకీల్, రహీముద్దీన్, మాజీ ఉపసర్పంచ్ నీయమతుల్లా, రబ్బాని, ఆరిఫ్, మస్జిద్ ఇమామ్ మొహమ్మద్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు

# దుద్దెడ గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**దుద్దెడ గ్రామంలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా దుద్దెడ గ్రామ ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షులు పాషా మాట్లాడుతూ.. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తమకు ఉన్నదాంట్లో ఎంతో కొంత భాగం దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈద్–ఉల్–ఫితర్ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఈద్గాలో ఉన్న ఖబరస్తాన్లోని తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నూరుద్దీన్, క్యాషియర్ నవీద్, మాజీ అధ్యక్షులు మొయినుద్దీన్, రఫీయొద్దీన్, మా.ఉపాధ్యక్షులు మాజిద్ పాషా, సలహాదారులు సల్మాన్, కరీం, నబీ సాబ్, యూసఫ్, పాషా, దస్తగిరి, శాబొద్దీన్, ఖాజా, , జబ్బార్, హాఫిజ్, జావిద్, షాదుల్, అజ్గార్ , హైమద్, జహంగీర్ అక్రమ్, అస్లం తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణ లో రంజాన్ వేడుకలు ఘనంగా



**మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:**పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సిద్దిపేట జిల్లా చేర్యాల, మద్దూరు ,కొనురవేల్లి మండలాల వ్యాప్తంగా ఉన్న ఈద్గాల వద్ద ముస్లిం మైనార్టీలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నెల రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం నిర్వహించుకునే రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఉదయం 8 గంటల నుండి ఈద్గా వద్దకు చేరుకొని 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ అల్లా ను వేడుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఖాజా తో పాటు పలువురు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వావసు నామ సంవత్సర ఉగాది




**ప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:**శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది మరియు రంజాన్ పండుగ సందర్భంగా గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి సిద్దిపేట జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, దేవి దేవతల కరుణాకటాక్షాలు అందరి జీవితాల్లో ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ వరవర్ అధ్యక్షులు గజాబింకర్ అశోక్ సిద్దిపేట జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# త్యాగానికి ప్రతీక రంజాన్

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా::**త్యాగానికి ప్రతీక రంజాన్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ సందర్భంగా కాప్రా డివిజన్ పరిధిలోని ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజ కవర్గ పరిధిలోని ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకో వడం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# దేశ అత్యంత శక్తివంతుల జాబితాలో రాహుల్, రేవంత్ కు చోటు దక్కడం పట్ల హర్షం- చీళ్ళ



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 31:**"ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ,2025 నిర్వహించిన భారతదేశ అత్యంత శక్తివంతుల జాబితాలో దేశ ప్రతిపక్షనాయకుడు. ఎ.ఐ.సి.సి అగ్రనేత, రాహుల్ గాంధీ 9 వస్థానంలో, తెలంగాణ సి.ఎం. రేవంత్ రెడ్డి. 28 వ స్థానంలో నిలవడంపై సౌత్ ఇండియా రాహుల్ గాంధీ" యూత్ ఫోర్స్"నాయకుడు' చీళ్ళ నాగేశ్వరరావు " మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటలో హర్షం వ్యక్తం చేశారు,పార్టీ కష్ట పరిస్థితుల లోనున్న ప్రస్తుత తరుణంలో రాహుల్, రేవంత్ కు ప్రజాభిమానం పెరగడం, రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వేసవి వేడికి విరుగుడు..

## ఇవి తీసుకుంటే చాలు



రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. జనాల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో.. అనేక ఆరోగ్య సమస్యలూ పలకరిస్తున్నాయి. రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. జనాల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో.. అనేక ఆరోగ్య సమస్యలూ పలకరిస్తున్నాయి. చాలామందిలో వేసవిలో వేడికారణంగా వాంతులు, వికారం, తలనొప్పి, అజీర్ణం వంటి సమస్యలు మొదలవుతాయి. ఇలాంటి సమయంలో కొన్ని ఆహారపదార్థాలు.. వేసవి వేడికి విరుగుడుగా పనిచేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ కడుపును చల్లగా ఉంచుతాయి.

**కడుపులో వేడికి కారణాలు:**

కొన్ని ఆహారపు అలవాట్లు.. వేసవిలో కడుపులో వేడిని పెంచేస్తాయి. వంటల్లో కారం ఎక్కువగా వాడటం, మాంసాహారం, ధూమపానంతోపాటు టీ, కాఫీలు అతిగా తీసుకోవడం, సరైన సమయంలో తినకపోవడంతోపాటు కొన్నిరకాల మందులు కూడా కడుపులో వేడి పెరగడానికి కారణం అవుతాయి.

**జాగ్రత్తలు:**

వేసవిలో ఆహారపు అలవాట్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ సీజన్‌లో తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. నూనెలో వేయించినవి, కారంగా ఉండే ఆహార పదార్థాలను తగ్గించాలి. పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. ఉదయం ఖాళీ కడుపుతోనే గోరువెచ్చని నీరు తాగాలి. నిద్రలేచిన 1–2 గంటల్లోపే అల్పాహారం తీసుకోవాలి. ఎక్కువ సమయంపాటు ఖాళీ కడుపుతో ఉండకూడదు. ఇక రోజంతా నీరు తాగుతూనే ఉండాలి.

**ఇవి తీసుకుంటే చాలు..**


పుదీనా: వేసవిలో పుష్కలంగా లభించే తాజా పుదీనాను ఆహారంలో భాగం చేసుకోవాలి. పుదీన నీళ్లు తాగినా.. కడుపులో ఆమ్లం ఇట్టే తగ్గిపోతుంది.

**తులసి ఆకులు:** బ్రష్ చేసిన వెంటనే.. రెండుమూడు తులసి ఆకులను నమిలి మింగేయాలి. ఖాళీ కడుపుతో తులసి ఆకులను నమలడం వల్ల కడుపులో నీటి పరిమాణం పెరుగుతుంది. కడుపులో ఆమ్లాన్ని తగ్గిస్తుంది. తులసి ఆకులతో టీ చేసుకొని తాగినా.. మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**సోంపు:** కడుపును చల్లగా ఉంచడంలోనూ, వేడిని తగ్గించడంలో సోంపు సమర్థంగా పనిచేస్తుంది. భోజనం తర్వాత కాస్త సోంపు నమిలితే.. కడుపులో చికాకు తగ్గుతుంది. సోంపు నీటిని కూడా తాగవచ్చు.

**అరటిపండు:** వేసవిలో ప్రతిరోజూ ఒక అరటిపండు తినాలి. వీటిలో అధిక మొత్తంలో లభించే పొటాషియం కడుపులో ఆమ్లాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. వేడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారు లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భం గా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కూకట్పల్లి ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో వార్డుల వారీగా ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 15,500 పైగా ఆన్లైన్లో దరఖాస్తులు రిజిస్టర్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు మూడు రోజులు వరుస సెలవులు వచ్చినందున గడువు ముగింపు తేదీ పెంచాలని కలెక్టర్ కోరారు ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం కూకట్పల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు కూకట్పల్లి ఎమ్మార్వో స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కవిసమ్మేళనం-అలరించిన శతక పద్య అవధానం





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 31:**ఉగాది పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి సత్తుపల్లి శ్రీ గాయత్రి శ్రీ లలితా సమేత జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వంశీ, పోతురాజు ల వేమన శతక అవధానం ఆహూతులను అలరింపచేసాయి ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పి.వి.రమణమూర్తి పర్య వేక్షణలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు సామాజిక అంశాలు నేపథ్యంగా కవితలు,గేయాలు,పద్య రచనలను ఆలపించారు.సమాజంలో పెరుగుతున్న అశాంతి,హింస, చిన్నా రుల పైహత్యాచారాలు,పర్యావరణం,సంస్కృతి సంప్రదాయా లు, వర్తమాన రాజకీయాలు తదితర అంశాలపై రాసిన కవితలు ఆహూతులను ఆలోచింపచేసాయి.కవి సమ్మేళనంలో చిమ్మపూడి కళ్యాణశర్మ,పి.వి.యస్.మల్లికార్జున రావు, ఆర్వీ.రమణమూర్తి, సత్య సాయిరాం,ఎన్.సి.హెచ్.శేషాచార్యులు,సోమరాజు శివ రామ్ ప్రసాద్(రామప్ప),మాదిరాజు మాలతి,అయ్యదేవర శేషగిరి రావు,బి.గీతాకుమారి,రమణారావు,మధుసూదనరాజు తదితరులు తమ కవితా పఠనం చేసారు.కవి సమ్మేళనం అనంత రం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆవుల పోతురాజు,కడమంచి వంశీ వేమన శతకం పై అష్టావ ధానం చేసి ఆహూతుల ప్రశంసలు అందుకున్నారు. ఎనిమిది అంశాలలో పృచ్ఛకులు అడిగిన సమస్యలకు శతక పద్యాల ఆధారంగా సమాధానాలు చెప్పి మెప్పించారు. ఉపాధ్యా యినులు రమాదేవి, రజనీదేవిల ఆధ్వర్యంలో ఈ అవధాన ప్రదర్శన జరిగింది. కవులను,శతక పద్య అవధానులను శాలువాలతో సత్కరించారు. చివరగా బూర్గుల రవిశాస్త్రి విశ్వావసు ఉగాది పర్వదిన సందర్భంగా పంచాంగం శ్రవణం చేసారు. ఈ కార్య క్రమంలో ఆలయ నిర్వాహకులు కొడిమెల అప్పారావు, ఎస్.ఎల్, నరసింహారావు, మాదిరాజు పుల్లారావు,శర్మ పాల్గొన్నారు

# రంజాన్ సందర్బంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

**సి.పెంటన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దమందడి**



**వనపర్తి జిల్లా 31మన ప్రజా ప్రతినిధి:**పెద్దమందడి మండలంలోని, ఈదుగా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి.పెంటన్న యాదవ్. పెద్దమందడి మండల కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో సి పెంటన్న యాదవ్, మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సి.పెంటన్న యాదవ్ మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో, కఠినమైన, ఉపవాస దీక్షలు, ముగించుకొని ప్రేమ, శాంతి, హౌరా తృత్వానికి , పత్రిక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న, ముస్లిం సోదర సోదరీమణు అందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తరపున మరియు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల్ల.చిన్నారెడ్డి తరపున శు భాకాంక్షలు తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని చల్లా, చల్లని దీవెనలు అందరికీ ఉండాలని పెంటన్న యాదవ్ ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు పి.విష్ణ వర్ధన్ రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఐ. సత్యారెడ్డి, పెద్దమందడి మండల గ్రామ కమిటీ అధ్యక్షులు త్రినాథ్ (అడ్వకేట్), వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి, మోజెర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం, పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఉప్పును అధికంగా తింటున్న భారతీయులు.. మోతాదుకు మించితే తీవ్రమైన నష్టాలే..

ఒకప్పుడు కేవలం నగరాల్లో మాత్రమే పాశ్చాత్య తరహాలో ప్రజల జీవనశైలి ఉండేది. కానీ ఇప్పుడది పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల కు కూడా వ్యాపించింది. దీంతో ఆయా ప్రాంతాల్లోనూ ప్యాకేజ్డ్ ఆహారాలు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలను, రెడీమేడ్‌గా లభించే ఆహారాలను చాలా మంది తింటున్నారు. అయితే ఈ తరహా ఆహారాల్లో సోడియం అధిక మోతాదులో ఉంటుంది. ఉప్పు అధికంగా ఉండడం వల్ల సోడియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంటి ఆహారాలను తరచూ తింటే శరీరంలో సోడియం స్థాయిలు పెరిగిపోతాయి. ఇది కిడ్నీలపై తీవ్ర ప్రభా వాన్ని చూపిస్తుందని జాతీయ పోషకాహార సంస్థ సైతం చెబు తోంది. ఇందుకు ఉప్పే కారణమని వైద్య నిపుణులు చెబుతు న్నారు. ఆయా ఆహారాల్లో అధిక మొత్తంలో ఉండే ఉప్పు అనేక అనారోగ్యాలకు కారణం అవుతుందని వారు చెబుతున్నారు.

**అధికంగానే తింటున్నారు..**

సాధారణంగా ఒక వ్యక్తి రోజుకు కేవలం 5 గ్రాముల ఉప్పును మాత్రమే తినాలి. కానీ సర్వేలు చెబుతున్న గణాంకాల ప్రకారం ఒక వ్యక్తి సరాసరిగా 6 గ్రాముల కన్నా అధికంగానే ఉప్పును రోజూ తింటున్నట్లు తేలింది. అందువల్లే భారతీయుల్లో చాలా మందికి గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు వస్తున్నాయని అంటున్నారు. కనుక ఆహారంలో రోజువారిగా తీసుకునే ఉప్పు మోతాదును తగ్గించాల్సి ఉంటుంది. ఉప్పును అధికంగా తీసుకుంటే శరీరంలో సోడియం స్థాయిలు పెరుగుతాయి. దీంతో



సోడియంను బయటకు పంపించేందుకు కిడ్నీలు ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది. ఇది దీర్ఘకాలంలో కిడ్నీలపై భారం పడేలా చేస్తుంది. దీంతో కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఉప్పును మోతాదులోనే తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మోతాదు కన్నా తక్కువగా తిన్నా వచ్చే నష్టమేమీ ఉండదని అంటున్నారు.

**ఉప్పు అవసరమే.. కానీ..?**

ఉప్పును తినడం ఆరోగ్యానికి అవసరమే. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలో ద్రవాలను నియంత్రిస్తుంది. కండరాలు సంకోచం, వ్యాకోచం చెందేందుకు కూడా ఉప్పు అవసరమే. ఉప్పులో ఉండే అయోడిన్ థైరాయిడ్ గ్రంథి పనితీరుకు సహాయం చేస్తుంది. అయోడిన్ లోపం ఉంటే హైపో లేదా హైపర్ థైరాయిడ్ సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలో సోడియం స్థాయిలు తగ్గితే లో బీపీ వస్తుంది. దీంతో రక్త ప్రసరణ తగ్గిపోతుంది. కనుక ఉప్పు మన శరీరానికి అవసరమే. కానీ దీన్ని మోతాదులోనే తినాలి. ఉప్పును అధికంగా తింటే మనకు వచ్చే మొదటి సమస్య.. హైబీపీ. ఈ సమస్య ఉన్నవారు కచ్చితంగా ఉప్పును తగ్గించాలి. బీపీ పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు ఉప్పును మానేస్తేనే మంచిది. అలాగే ఉప్పును అధికంగా తీసుకుంటే కిడ్నీలపై భారం పడుతుంది. దీంతో పాదాలు, అర చేతుల్లో వాపులు వస్తాయి. ఇది కిడ్నీల ఫెయిల్యూర్‌కు మొదటి సంకేతం.

**రోజుకు ఎంత మోతాదులో తినాలి..?**

ఈ సూచనలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే అలర్ట్ అవ్వాలి. రోజువారిగా ఆహారంలో తీసుకునే ఉప్పు పరిమాణాన్ని గణనీయంగా తగ్గించాలి. ప్యాక్ చేయబడిన, ప్రాసెస్ చేయబడిన ఆహారాలను తినకూడదు. బయట ఫాస్ట్ ఫుడ్‌లు, బేకరీ ఆహారాలు, చిరుతిళ్లను తినకూడదు. ఈ విధంగా డైట్‌ను పాటిస్తే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఉప్పును అధికంగా తింటే హైబీపీ వచ్చి ఆ ప్రభావం గుండెపై కూడా పడుతుంది. ఇది దీర్ఘకాలంలో గుండె జబ్బులు లేదా హార్ట్ ఎటాక్‌ను కలగజేస్తుంది. కనుక ఉప్పు మన శరీరానికి చేసే హాని అంతా ఇంతా కాదు. దీన్ని మోతాదులో తింటేనే ఆరోగ్యంగా ఉండగలమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆరోగ్యవంతమైన వ్యక్తులు అయితే రోజుకు 5 గ్రాముల కన్నా తక్కువగానే ఉప్పును తినాలి. ఆరోగ్య సమస్యలు ఉంటే రోజుకు 2 లేదా 3 గ్రాముల మేర ఉప్పును తింటే చాలు.